# నీతులు మూరాపి

రమాదేవి

"సత్యము పలుకవలెను."

"సత్యము పలుకవలెను."

"అబద్ధ మాడరాదు."

"అబద్ధమాడరాదు."

అయిదేళ్ళ కిషోర్ అరవయ్యేళ్ళ తాత ఒడిలో కూర్చుని నీతి వాక్యాలు నేరు స్తున్నాడు.

"కిషోర్ ..." అంటూ వాళ్ళమ్మ మాలతి వీథిలోకి వచ్చి బాదం చెట్టు క్రింద తాత ఒడిలో ఉన్న కొడుకుని చూచి ఉగ్రావతారం ఎత్తింది. "ఏయ్, కిషోర్! ఇలా రా." కఠినంగా పిలిచింది.

అది విని తాత — "అమ్మ పిలు స్తున్నారు. వెళ్ళు, బాబూ" అంటూ బుజ్జగించి క్రిందకు దించాడు. కోపంగా ఉన్న తల్లిని అక్కణ్ణించే రెండు నిమి షాలు చూచి ఆమెకు సంజాయిషీ ఇచ్చే ధోరణిలో—"అమ్మా! ఈ తాతేమో..." అన్నాడు కిషోర్.

"ఛీ నోర్ముయ్! వీథి వెంట అడు క్కున్న వాళ్ళంతా నీకు తాతలూ, అవ్వ లూనూ" అంటూ గబగబా వెళ్ళి కిషోర్ రెక్క పట్టుకొని, "ఈ ముష్టి వెధవ ఒడిలో కూర్చోవద్దని నీ కెన్నిసార్లు చెప్పాను, ఛడీ వా?" అంటూ కొడుకు ఏడుస్తున్నా ఇంట్లోకి తీసుకెళ్ళి క్రింద కుదేసి తలుపులు దభాల్న మూసేసింది. తనవల్ల కిషోర్ దెబ్బలు తిన్నందుకు తాత చాలా బాధపడ్డాడు.

* ● *

"తాతా! నీకోసం ఏం తెచ్చానో చెప్పుకో." రెండు చేతులూ వెనక్కి దాచి ఊరించాడు కిషోర్.

కిషోర్‌ని చూడగానే తాత కళ్ళు మెరిశాయి. ఆ మెరుపులో లీలగా భయం కూడా ఉంది.

"ఏం తెచ్చావు, బాబూ?" అన్నాడు వాత్సల్యపూరితంగా నవ్వుతూ.

"కళ్ళు మూసుకో" అన్నాడు కిషోర్. తాత కళ్ళు మూసుకున్నాడు. తాత చేతిలో ఒక కాగితం పొట్లం పెట్టాడు కిషోర్. తాత కళ్ళు తెరి చాడు. ఆ పొట్లంలో ఘుమఘుమ నేతి వాసనతో రెండు లడ్డుండలు. ఆశ్చ ర్యంగా కిషోర్ ముఖంలోకి చూశాడు తాత. అది తెలుసుకొని, "రేపేమో చిన్నక్కని చూడ్డానికి చుట్టాలొస్తా రుట. అందుకేమో అమ్మ చేసింది. మే మందరం తిన్నాం. భలేగా ఉంది. మరేమో అమ్మ నీకు పెట్టదుగా? అందుకని అమ్మ పెరట్లో ఉండగా నీ కోసం తెచ్చేశాను" అంటూ ఘనకార్యం చెప్పేశాడు.

తనమీద ఆ పసివాడికున్న అవ్యాజ మయిన ప్రేమకు విస్తుపోయాడు తాత. అతని మనసు ప్రేమతో, వాత్సల్యంతో పరవశించిపోయింది. కాని, తన మీద అభిమానంతో ఆ బాలుడు చేసిన పని మాత్రం హర్షించలేకపోయాడు. అందు కనే సున్నితంగా తిరస్కరించాడు.

"బాబూ! దొంగతనం చేశావా?" లాలనగా అడిగినా నువ్వు చేసింది తప్పు అన్న భావం ఉంది.

"... ..." కిషోర్ తల వంచు కున్నాడు.

"దొంగతనం చేయకూడదు అని చిన్ననే కదూ నేర్చుకున్నావు?"

కిషోర్ అవునన్నట్లు తల ఊపాడు.

"ఈ ఉండలు తీసుకెళ్ళి యథా స్థానంలో పెట్టేరా, బాబూ!"

భయంగా తాత ముఖంలోకి చూశాడు కిషోర్.

"అమ్మకి తెలిసిపోతుంది అనికదూ? ఫరవాలేదు. సంగతి చెప్పి తప్పు అయిం దని చెంపలేసుకో. అమ్మ ఎంతో సంతో షిస్తుంది" అని బుగ్గ నిమిరి, కాగితం పొట్లం చుట్టి కిషోర్ చేతికి ఇచ్చాడు. కిషోర్ అయిష్టంగా, భయంగా కదిలాడు.

మెట్లు మీదకు ఎక్కి, బల్లమీ దున్న జాడీ మూత తీశాడు. "ఏమిట్రా అది?" అన్న తల్లి గొంతు విని భయంతో వణికిపోయాడు. చేతిలో ఉన్న పొట్లం క్రింద పడిపోయింది. మిఠాయి నేల చెదిరిపోయి పడింది. అది చూసి మాలతి కోపంగా — "వెధవా! దొంగ తిళ్ళు కూడా నేర్చావా?" అంటూ ఒక్కటే అంటించింది. ఆ దెబ్బతో ఏడుస్తూనే అంతా చెప్పేశాడు.

దానితో ఆవిడ మరీ రెచ్చిపోయింది. "ఏమిటీ! ఇదా నీతో వాడికి స్నేహం! నీతో చాటుగా ఇంట్లోంచి అన్నీ తెప్పించు కుంటున్నావా? ఇలా ఎన్ని చేశావురా! చెప్పు" అంటూ చితక బాదింది. అంత టితో కోపం తగ్గక వీథిలోకి వెళ్ళి, "ఏయ్! మా కళ్ళు కప్పి చిన్నపిల్లలచేత దొంగతనం చేయిస్తావా? ముష్టి వెధవా! మళ్ళీ ఈ చెట్టు దగ్గర కనబడు నీ పని చెబుతా" అంటూ కేకలు వేసింది.

మళ్ళీ తనమూలంగా కిషోర్ దెబ్బలు తిన్నాడని తెలుసుకొని కుమిలిపోయాడు తాత.

ఆ సాయంత్రం కందిపోయిన చెంప లతో తాతకోసం వెదికాడు కిషోర్. చెట్టుక్రింద లేడు. ఆ వీథి చివరనున్న బొగడచెట్టు దగ్గర తాత కనబడగా పరుగెత్తుకెళ్ళాడు. తాత కిషోర్‌ని చూచి ఎర్రగా కంది ఉన్న చెంపల్ని బాధగా నిమురుతూ, "బాబూ! నువ్వు నా మూలంగా దెబ్బలు తిన్నావా?" అన్నాడు.

కిషోర్ బుంగమూతి పెట్టి, "అవును. నీ మూలంగానే. నువ్వు ఆ



ఇటీవల హైదరాబాదులో ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడెమీ వారు నిర్వహించిన నాటక పోటీలలో ఉత్తమ దర్శకత్వ బహుమతి పొందిన శ్రీ ఆర్. వి. చలం



ఉండలు తినేసి ఉంటే అమ్మకు తెలిసి ఉండునా?'' అన్నాడు.

తాత షాక్ తిన్నట్టు ఉలిక్కిపడ్డాడు. పెద్దలు సహనంతో పిల్లలను అర్థం చేసుకోకపోవటంతో చెడునే ఆశ్రయించుతున్నారు — అనుకుని నిట్టూర్పు వదిలేడు.

''అలా అనకు, బాబూ! నువ్వు దొంగతనం చేశావని అమ్మ కొట్టింది. ఇంకెప్పుడూ అలా చేయకేం?'' అని బుజ్జగించాడు.

* * *

ఆ రోజు ఆదివారం. అయిదో క్లాసులో ఉన్న కిషోర్ లెక్కలు హోమ్ వర్కు చేసుకుంటున్నాడు. ఆ వేళ వాళ్ల మూడో అక్కను చూట్టానికి వస్తారని కబురు అందచేయటానికి వాళ్ళ బంధువు లాయన వచ్చాడు. తండ్రి రఘునాథం ఎక్కడికో వెళ్ళాడు. మాలతి ఆయనతో మాట్లాడుతూంది. కిషోర్‌కి ఆ మాటలు వినబడుతూనే ఉన్నాయి.

''అన్నయ్యగారూ! పెద్దమ్మాయి లిద్దరికీ బాగానే జరిపాం. ఈ పిల్లని సాగనంపితే ఈ జన్మకి ధన్యులం. పెట్టుపోతల్లో తక్కువ చెయ్యం. ఏదో వాళ్ళ నాన్నగారి చెయ్యి తిరిగినప్పుడే ఈ కార్యాలు జరిగిపోతే...''


''అవునవును. నాకు తెలియదుటమ్మా? మీ ఆయన మంచి ప్రయోజకుడే. అమ్మాయ్! అడుగుతున్నానని ఏమనుకోకు. మీ ఆయన జీతం ఏమాత్రం ఉంటుందేమిటి?'' ఇంటిలో ఉన్న వస్తువుల ఖరీదుని బట్టి అంచనా కట్టుకుంటూ అడిగాడు.

''ఏం జీతం, అన్నయ్యగారూ, గుమాస్తా జీతం బోడి రెండు వందలే! ఇంట్లో ఖర్చులు చూస్తే రోజుకి ఇరవై రూపాయలు చాలవు. పెద్దవాళ్ళిద్దరి పెళ్ళిళ్లూ జరిగేసరికి పదిహేనువేలు అయింది. ఏదో అలా నెట్టుకొస్తున్నాం అప్పులేకుండా.'' నిష్ప్రహగా చెబుతున్నా కంఠంలో గర్వం తొణికిసలాడుతూంది.

ఈ మాటలు విన్న కిషోర్ తల పనిచెయ్యటం ఆరంభమయింది. నాన్న జీతం రెండు వందలు. ఇంటి ఖర్చు రోజుకి ఇరవై రూపాయలు. అయితే, ఇరవై ఇంటూ ముప్ఫయి = ఆరువందలు. రాబడి రెండు వందలు. ఖర్చు ఆరు వందలు. మిగిలిన నాలుగు వందలు అప్పు లేలేదు. అయితే ఎలా?

ఇంకా వాళ్ళు మాట్లాడుతూనే ఉన్నారు. అప్పటికి మూడు గంటలయింది. కిషోర్ పుస్తకాలు సర్దేశాడు. బయటికి వెళుతూండేసరికి తల్లి లోపలికి పిలిచి, ''కిషోర్! శారదక్క పద్మావాళ్లింటికి వెళ్ళినట్టుంది. వేగం రమ్మని చెప్పు'' అన్నది. ''అలాగే'' అంటూ వెళ్ళిపోయాడు.

పద్మా వాళ్ళింటికి వెళ్ళగా శారదక్క లేదని తెలుసుకొని అక్కడికి తన పని



తీరినట్టుగా పార్కులో దూరాడు. ఇప్పుడు తాతతో పార్కులో కలుసుకుని ముచ్చటించుకుంటాడు.

తాతను చూడగానే తనకు తెగని సమస్య బయట పెట్టాడు. "తాతా! నెలకు రెండు వందల జీతం. ఖర్చు ఆరు వందలు. మిగిలిందెంతో చెప్పు" అన్నాడు.

తాత నవ్వుతూ, "బాబూ! నాకు లెఖ్ఖలు నేర్పుతున్నావా? అప్పు నాలుగు వందలు" అన్నాడు.

"ఊహూఁ అప్పు లేదు" అన్నాడు కిషోర్.

"అదెలా?" అడిగాడు తాత.

"ఏమో మరి? అమ్మ మా చుట్టం ఆయనకి చెబుతోంది. మా నాన్న జీతం రెండు వందలట. మరేమో ఖర్చు ఆరు వందలట. అప్పు లేకుండా మా నాన్న తెస్తున్నారట. మరి నేనూ పెద్దాడినయితే అలా తెస్తానా? మా నాన్నమ్మ— 'నువ్వు బాగా చదువుకొని మీ నాన్నలా రెండు చేతులా సంపాదిస్తూ ప్రయోజకుడి వయివో, బాబూ' అంటుంది" అన్నాడు.

ఆ మాటలు వింటూన్న తాత తన గుండె మీద పెద్ద రాయిని పెట్టినట్టు అయిపోయాడు. అమాయకంగా అడుగుతూన్న కిషోర్ ముఖం చూసి ఇది ప్రయోజకత్వం కాదని ఎలా చెప్పాలో అని బాధపడ్డాడు. ఈ మనుషులు అవినీతి కూడా ప్రయోజకత్వం క్రింద జమచేసి గర్విస్తున్నారా? ఈ పసివాడు కూడా అంతటివాడు కావాలని దీవిస్తున్నారా? ఈ మానవలోకాన్ని, మారిన విలువలనూ భగవంతుడు కూడా మార్చలేడా? అందుకనే ఈ దరిద్రం, సెనుతుహీనులా, ఆకలి చావులూ, రక్తపాతాలూ జరుగుతున్నాయేమో?

"ఏం, తాతా, మాట్లాడవు?" అని కిషోర్ పిలిచేదాకా అతనిలో ఆలోచనలు కెరటాల్లా ఎగిరి పడుతున్నాయి.

"నువ్వు పెద్దవాడి వయినాక ఇవన్నీ తెలుస్తాయి, బాబూ! బుద్ధిగా చదువుకో" అనిమాత్రం అనగలిగాడు.

పార్కునుంచి ఇంటి దారి పట్టిన కిషోర్‌కు శారదక్క మోహన్‌తో రావటం కనిపించింది. "అక్కా!" అంటూ దగ్గరకు వెళ్ళాడు. శారద ఉలిక్కిపడింది. మోహన్ ముఖంలోకి చూసింది. అదేదీ గమనించని కిషోర్ — "నీ కోసం ఎవరో చుట్టాలొస్తారని అమ్మ వేగిరం రమ్మంది. నువ్వింకా వెళ్ళలేదా?" అని అడిగాడు. శారద ముఖం నల్లగా మాడిపోయింది. కిషోర్ చెయ్యి పట్టుకొని, "కిషోర్! మేం సినిమాకి వెళుతున్నాం. మరి నన్ను చూచినట్టు అమ్మకు చెప్పకేం?" అంటూ అర్ధ రూపాయి బిళ్ళ తీసి చేతిలో పెట్టింది.

కిషోర్ అది చూచి, "ఛీ ఛీ! లంచం తీసుకో కూడదు. తాత చెప్పాడు" అంటూ ఆ బిళ్ళ అక్క చేతిలో పడేసి పరుగు తీశాడు.

కిషోర్ ఇంటికి వెళ్ళేసరికి ఎవరెవరో వచ్చి ఉన్నారు. తల్లి గాభరా పడుతూంది. మాలతి కిషోర్‌ని ప్రశ్నార్థకంగా చూసి లోపలికి రమ్మని సైగ చేసింది. అదేమీ అర్థంకాని కిషోర్— "అమ్మా! శారదక్క మోహన్‌తో సినిమా కెళ్ళింది. నువ్వు రమ్మన్నావని చెబితే తనని చూడలేదని చెప్పమంది" అనేశాడు. తల్లి, తండ్రి ముఖాలు నల్లగా మాడిపోయాయి. చుట్టాలు వెళ్ళిపోయారు. ఈ హఠాత్పరిణామాన్ని ఆశ్చర్యంగా చూస్తున్నాడు. తల్లి జుట్టు పట్టుకుంది. పిచ్చివాళ్ళలా తల్లీ, తండ్రీ ఎందుకు కొడుతున్నారో ఆ పసివాడికి తెలియదు. ఆ బాధలో తన ఏడుపు మధ్య— "జడ్డి వెధవా! వాళ్ళందరి ఎదుటా చెబుతావా? నిన్ను చంపినా పాపం లేదు" అన్న మాటలు మాత్రం వినబడ్డాయి. చేతులు నెప్పెట్టేవరకూ కొట్టి లోపలి కెళ్ళారు. మంచి సంబంధం తప్పిపోయిందని బాధ ఒక వంతు అయితే, పరాయి వాళ్ళ ఎదుట కూతురి నడత బయట పడిందన్న బాధ పదింతలు కాగా దెబ్బలు తిని సొమ్మసిల్లి పడి ఉన్న ఒకే ఒక్క కొడుకు మీద జాలి కలగలేదు సరికదా కోపమే ఎక్కువ అవుతూంది.

* * *

సాయంత్రం తిన్న దెబ్బలతో ఒళ్ళు హూనమయిపోగా భోజనానికి కూడా ఎవరూ పిలవలేదు. ఏడ్చి అలిసిపోయి అలాగే నిద్రపోయాడు కిషోర్.

అక్క ఏడుపు, దభీ దభీ దెబ్బలు, అమ్మ తిట్లు, నాన్న కేకలు గందరగోళంగా ఉండగా తెలివి వచ్చింది కిషోర్‌కి.

"పాడుముండా, నీ పీక నులిమి చంపేస్తా. నువ్వు ఆ మోహన్ వెంట తిరుగుతావా? బంగారంలాంటి సంబంధం తప్పిపోయింది."

ఇది అంతా మంచం మీద నించి వింటున్నాడు కిషోర్. 'ఇదంతా నా తప్పు. అక్క దగ్గర డబ్బులు తీసుకుని అమ్మకు చెప్పకపోతే అక్కకూ, నాకూ ఇన్ని దెబ్బలు తగుల్తాయా? తాత చెప్పినవన్నీ అబద్ధాలే. సత్యం చెప్పబట్టే ఇన్ని కష్టాలు' అనుకుని [illegible] ఏడ్చాడు.


మరునాడు తెల్లవారేసరికి అమ్మ ఏడుపు కోలాహలం వినిపించి పరుగెత్తాడు పెరట్లోకి. ఎంతోమంది ఉన్నారు. నాన్న తుండుగుడ్డ నోట్లో కుక్కుకున్నాడు. అందర్నీ తోసుకొని కిషోర్ వెళ్ళాడు. అక్క శవం ఉబ్బి పోయి ఉంది. "అక్కా" అంటూ శవం మీద పడిపోయాడు.


సాయంత్రం నిర్జీవ ప్రతిమలా రేగిన జుట్టు, లోతుకుపోయిన కళ్ళు, కన్నీరు చారలు కట్టిన చెంపలతో ఒక్కొక్క అడుగే వేస్తూ తాత దగ్గరి కొచ్చాడు. కిషోర్‌ని చూడగానే విభ్రాంతుడయినాడు తాత.

"తాతా! ఈ రోజు నుండి నీ మాటలు నమ్మను. నీ దగ్గరకు రాను. నువ్వు చెప్పినట్టల్లా చేశాను. అందువల్ల నేను దెబ్బలు తిన్నాను. ఆఖరికి అక్క చచ్చి ... పోయింది." వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. ఏడుస్తూనే అంతా తాతకు చెప్పాడు.

తాత కళ్ళు కూడా అశ్రుపూరితాలయ్యాయి. న్యాయానికి జయం లేదని ఈ పసివాడికి సహితం అనుభవమయిన తరవాత తనేం చెప్పగలడు? ఏ తలిదండ్రులయితే పిల్లల నడవడిక తీర్చి దిద్దాలో వారివల్లనే ఈ బాలుని నమ్మకాలు వమ్ము అయిన తరవాత ఏ నీతిని, ఏ న్యాయాన్ని, ఏ ధర్మాన్ని పట్టుకొని ఈ బాలుడు తన జీవిత రథం నడుపగలడు?

"తాతా! నా వుండే శారదక్క చచ్చిపోయింది కదూ? అక్క చచ్చిపోయే





ఇటీవల ఢిల్లీలో 'గోష్ఠి' ప్రదర్శించిన 'శ్రీరంగనీతులు' నాటకంలో ఒక దృశ్యం. చిత్రంలో హనుమంతరావు, వాణీ హరిదేవ్, అబ్రహామ్ ఉన్నారు.

చింది. తను చదవకుండా తండ్రి ఇచ్చిన ... సంతో పాసయినట్టు తను వింటున్నది తన గురించేనా అని ఆశ్చర్యపోయాడు. అసలు ఫస్టు రావచ్చు అని ఆశించిన తను ఇంత హీనంగా ఎలా అయ్యాడు? అప్పుడే పదహారు వసంతాలు చూసిన కిషోర్‌కి ... విషయం అర్థమయింది. అతని హృదయం దావానలంలా ఉడికిపోయింది. ... మోసాన్ని క్షమించలేకపోతున్నాడు. ... తరంలో తొలి సోపానం మీద అడుగు పెట్టిన కిషోర్‌కి అంతవరకూ ... నాటిన నీతి సూత్రాలు ... ఈ అన్యాయాన్ని అడక్కూడదని ... ఘోషిస్తున్నాయి. ఆ ఘోషను భరించలేక రెక్కలు పీకిన పావురంలా ... గిలా...డు.

హెడ్‌మాస్టర్ అరుగు ఎక్కిన కిషోర్ లోనించి తన క్లాస్ టీచర్ మాటలు విని ఆగిపోయాడు.

— "ఆ కాశ్యప పాపం, మంచివాడే. అయినా, ఫెయిలు చెయ్యవలసి వచ్చింది. ఒకుగురయినా ఫెయిలు కాకపోతే బాగుండదని ఇరికించాను. రేపు వాడి తల్లి వచ్చి ఏం గోల పెడుతుందో" అంటున్నాడు పదో క్లాసు టీచరు.

"గోల పెట్టనివ్వవయ్యా! ఇప్పటి జడిస్తే ఎలా? ఆ రఘుపతి కొడుక్కి ఆరు మార్కులు రాకపోయినా పాసు చెయ్యకపోతే ... ఇస్తానని బెదిరిస్తాడు. ... కొడుకు పాసు కాకపోతే మంచి ... పుట్టి ... ఇలాగే దాన ... పరిస్థితి. ... అబ్బాయి ఒక ఏడాది ... పోతే మరేం కొంప మునిగిపోదులే. వచ్చే ఏడు చూదాం. అయినా, ఒక్కొక్కప్పుడు మన ... ఆ మాత్రం కూడా ... పాసవాలి అంటే మనం ... సరే కానీయ్. ఆ లిస్టులన్నీ తయారు చేశావా? రేపు డి. ఇ. ఒ. గారు వస్తున్నారు." హెడ్‌మాస్టర్ గారి ఉపన్యాసం వింటున్న కిషోర్ మంటల మధ్య ని... చున్నట్లుగా కాలిపోతున్నాడు. ... లోపలికి దూసుకుపోయి ... కూడా మరిచిపోయి. "సార్! ఇది అన్యాయం!" అంటూ కోపాన్ని, ఆవేశాన్ని



ఇటీవల హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఎర్రమంజిల్ మహిళా సమాజం వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంలో కుమారి మల్లవరపు ఉషా గాయత్రి 'భామాకలాపం' ప్రదర్శించింది

ముందు ఉత్తరం వ్రాసిందిట. వాన్న డబ్బు పాపిష్టి దట. అది ఇచ్చి కొన్న పెళ్లి కొడుకుని పెళ్లాడను అని ఏమేమో వ్రాసిందట. నాన్నది పాపం డబ్బా?" అడిగాడు కిషోర్.

ఆ బాధ మధ్యలో న్యాయం నమ్మే వాళ్ళు ఉన్నారన్న ఆశాకిరణం తళుక్కు మన్నది తాత హృదిలో.

"చూశావా, బాబూ? అక్క నీ మూలంగా చచ్చిపోలేదు. పోతే, నువ్వు ఆ రోజు నిజం చెప్పకపోయినా మరో రోజయినా బయటపడేదే. నువ్విలా బాధ పడకు, బాబూ! ఏటన్నిటికీ అర్థం మరికొంచెం పెద్దవాడివయితే తెలుస్తుంది. ధర్మానికీ, నీతికీ ఎప్పుడూ జయం కలుగుతుంది" అని ఓదార్చాడు.

* * *

పదో క్లాసు పాసయినట్టు రిజల్టు తెలిసిన కిషోర్ సంతోషంగా ఇంటి కొచ్చాడు. తల్లి మాలతి కూడా ఎంతో ఆనందించింది. అప్పటికప్పుడు తీపి ఫలహారం తీసి ప్లేట్‌తో కొడుకు ముందు పెట్టింది. రఘునాథం వచ్చాడు. మాలతి సంతోషంగా కొడుకు పాసయాడని చెప్పింది.

ముభావంగా వినేసి గుడ్డలు మార్చి పెరట్లోకి వెళుతూ, "నీ కొడుకు ప్రతాపం ఏమీ లేదు ఇందులో. వెధవ ఒక్క రోజయినా చదివితేనా? నూరు రూపా యిలు ఖర్చయితే పాసయినాడు. వెర్రి వెధవలు — స్కూళ్ళకు వెళ్ళి వేషాలు వెయ్యటం, సినిమా చూడటం తప్పితే చదువులేమన్నా ఉన్నాయా? ఏదో ఆ మాస్టార్లు మంచి వాళ్ళు కావటాన పదో పరకో తినయినా పాసు చేశారు. ఈ గాడిదవి అన్నీ నువ్వా లేనట" అన్నాడు ఈసడింపుగా.

"అవేం మాటలండీ! కిషోర్ పాసు కాకపోవట మేమిటి? ఎప్పుడూ చదువు తూనే ఉండేవాడుగా?" మాలతి ఆ మాటలు నమ్మలేకపోతూంది.

"ఆఁ ఆఁ నువ్వో మొద్దావతారానివి. నీ కొడుకు నీ ఎదురుగా పుస్తకం విప్పు తాడు. అందులో ఉన్నదిమాత్రం డిటెక్టివ్ పుస్తకాలే" అన్నాడు చిరాగ్గా.

"మీ కెవరు చెప్పారు ఇవన్నీ?" అని అడిగింది.

"వాళ్ళ క్లాసు టీచరే. ఏడి పరీక్ష అవగానే ... వెళ్ళి కనుక్కున్నాను. ఒక్కటీ రాయలేకపోయాడన్నారు. ఈ పేపర్లు ఇక్కడే కరెక్షన్ అవుతాయి కదా అని కాస్త ముట్టచెప్పి బతిమాలితే ఈ ప్రబుద్ధుడు పాసయి తన ప్రతాపమే అనుకుని భుజా లెగరవేస్తున్నాడు."

"ఏమో, బాబూ?" అంటూ కాఫీ పట్టుకు వచ్చేసరికి కిషోర్ అక్కడ లేదు.

తండ్రి మాట విన్న కిషోర్‌కి తను తింటూన్న స్వీటు చేదుగా అనిపిం

చదువులో ఉండక ప్రయత్నించినా నిష్ఫలుడే అయినాడు. మాస్టర్లిద్దరూ ఒక్కసారిగా అతన్ని చూచి కాస్త ఆశ్చర్య పోయారు. అలా దూకుడుగా అడుగుతూన్న విద్యార్థిని చూచి హెడ్ మాస్టరికి కోపం వచ్చింది.

"ఏమిటోయ్ అన్యాయం?" కంఠంలో అధికారం, విసుగు కూడా ధ్వనించాయి.

"నేను. . . ఫెయిలయ్యానా?" ఆ మాట అడుగుతూంటే అతని గుండె బరువెక్కి కంఠం వణికింది.

"ఎవరన్నారూ? నువ్వు పాసయ్యావు" అన్నాడు క్లాస్ టీచరు.

"కాని. . . అది నేను పరీక్ష వ్రాసి నందుక్కాదు. మా నాన్న. . ." పెదవులు అదురుతున్నాయి. నిలువెల్లా అవమానంతో దహించుకుపోతున్నాడు.

హెడ్‌మాస్టరుగారికి అర్థమయింది. క్లాస్ టీచర్ వైపు చూశారు. అతగాడు బలవంతంగా పళ్లు చూపిస్తూ, "అదా, దానిదేముంది? మీ నాన్న ఆమాత్రం ఖర్చు పెట్టగలడులే. ఆయన మాత్రం కష్టపడిందా? ఆ బాపతే. నువ్వు వృద్ధిలోకి రావలసినవాడవు. నీ కెందుకదంతా? ఎలాగో పాసయినావు" అన్నాడు.

"అలా వీల్లేదు!" అరిచాడు కిషోర్.

"ఏయ్, ఇదేమన్నా రోడ్డనుకున్నావా? నీ ఇల్లనుకున్నావా? పెద్ద హీరోలా పోజులూ, నీదూనూ! వెళ్లింక." హెడ్‌మాస్టర్ ఛీత్కరిస్తూ లేచాడు.

"మాస్టారూ! నా కవన్నీ అనవసరం. పరీక్ష వ్రాసిన ప్రతివాడూ పాసు కావలసిందే?"

"నువ్వెవడివోయ్! గెటవుట్!" అరిచారు హెడ్‌మాస్టర్.

"నేను కదల్ను. మెరిట్‌మీద పాస్ చెయ్యకుండా డబ్బు ఇచ్చిన వాళ్లను, మీ దగ్గర ట్యూషన్ చదివే వాళ్లను మీకు మొగమాటం కలవాళ్లను మాత్రమే పాస్ చేస్తే ఈ పరీక్ష లెందుకు? అన్యాయంగా మెరిటున్నవాళ్లను నిరుత్సాహ పరిచి వాళ్ల తల్లిదండ్రులను క్షోభింపచేసి మీరు బావుకున్నదేమిటి?"

"ఏయ్! పిచ్చిగా వాగకు. వెళ్ళు."

"నేను వెళ్లను. ఏం చేస్తారు?" మొండికెత్తాడు కిషోర్.


"ఏం చేస్తానా?" కోపంతో ఊగిపోతూ హెడ్‌మాస్టరు గబగబ వచ్చి కిషోర్ మెడమీద చెయ్యి వేసి గుమ్మం అవతలకు నెట్టేశారు. కిషోర్ ముందుకి తూలిపోయి నిలదొక్కుకున్నాడు. అయినా, గుమ్మం తగిలి నుదురు చిట్లింది. కోపం, దుఃఖం, అవమానం, అసహ్యం, కసి, బాధ— వీటన్నిటికీ నిలువునా వణికిపోతున్నాడు. "ఈ అన్యాయం అరి



ఇటీవల విజయవాడలో ప్రఖ్యాత రంగస్థల నటులు శ్రీ కోడూరుపాటి సరస్వతీ రామారావుగారిని రు. 1,116 లతో పలు సంఘాలవారు సన్మానించారు. శ్రీ కొత్త మాధవరావు శ్రీ కోడూరుపాటిని సత్కారిస్తున్నప్పటి చిత్రం

కట్టాలి" అన్న దృఢనిశ్చయం పసితనం వదిలి పెద్దతనంలో దూరబోతూన్న అతని హృదయంలో చోటు చేసుకుంది. అతణ్ణి పిచ్చివాణ్ణి చేసింది. యుక్తాయుక్త విచక్షణ నశించింది. వెర్రివాడిలా "ఒరేయ్, నన్ను మెడ పట్టి గెంటావు కదురా? నిన్ను ఈ స్కూలునించి, ఈ ఉద్యోగం నుంచి గెంటుతారు. లంచగొండి వెధవలు, పిరికివాళ్లు మీరా మాకు పాఠాలు చెప్పేది! నీతికి, న్యాయానికి, ధర్మానికే జయం కలుగుతుంది" అంటూ సవాల్ చేస్తూ కదిలాడు.

స్కూలు ముందు కోలాహలం. డి. ఇ. ఒ. గార్ని ఘెరావ్ చేశారు. "హెడ్‌మాస్టర్ని తొలగించాలి. లంచగొండితనం నశించాలి. చదివిన ప్రతివాడు క్లాసు ప్రొమోషను పొందాలి." ఇవి వారి నినాదాలు. డి. ఇ. ఒ. గారు వారిని సముదాయించబోయారు. "వెంటనే మా అభ్యర్థనలు అమలు జరగా"లన్నారు విద్యార్థులు. కిషోర్ ముందుగా నిలుచుని ఆవేశంతో ఊగిపోతున్నాడు. ఘర్షణ పెరిగింది.




రోసులో స్టూడెంట్సు ప్రైకులు చేస్తున్నారు అన్న అలజడి లేచింది. ఎందుకో ఎవరికీ తెలియదు. కాలం మారిపోయింది అంటున్నారు. విద్యార్థులు మాస్టర్ల మీద తిరగబడుతున్నారు, వీళ్లు చదవరు, వ్రాయరు. అందరూ పాసవాలని స్ట్రైకులు. విపరీతబుద్ధులు. ఇలా ఎవరికి తోచింది వాళ్లు అంటున్నారు. స్కూలుమీద రాళ్లవర్షం కురిసింది. కుర్చీలు, టేబిళ్లు విరిగాయి. తలుపులు పటపట లాడాయి. నినాదాలు మిన్ను ముట్టాయి. దూరంగా నిలబడి పురవాసులు డ్రామా చూచినట్లుగా చూస్తున్నారు.

పోలీసుజీపులు, రిజర్వు పోలీసులు, కోలాహలం, పోలీసుల హెచ్చరింపులు, విద్యార్థుల ఆవేశం, లాఠీ ఛార్జీలు, టియర్ గాస్‌లు...

కొంతసేపటికి పరిస్థితి అదుపులో కొచ్చింది. కొంతమందికి గాయాలు తగిలాయి. కొంతమందిని వాన్‌లో ఎక్కించారు. హైస్కూలు మూత పడింది. డి. ఇ. ఒ. గారు, మాస్టార్లు ఊపిరి పీల్చుకున్నారు.

* * *

హాస్పిటల్ బెడ్‌మీద స్పృహలేకుండా, తీవ్రమయిన జ్వరంతో— "లంచగొండి తనం నశించాలి!" అవే పలవరింపులతో పడి ఉన్నాడు కిషోర్.

తల్లీ, తండ్రీ మంచం దగ్గిర దుఃఖంతో కుమిలి పోతున్నారు. టీచర్లూ, విద్యార్థులూ హాస్పిటల్ ఆవరణలో ఆత్రంగా నిలుచున్నారు. తల్లి మాలతి వేయి దేవుళ్లకు మొక్కుతూంది. డాక్టర్లు, నర్సులు వారి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.

డాక్టరు ఇంజక్షను ఇచ్చిన తరవాత అందరి మనసుల్లోనూ ఆశ కదిలింది. మెల్లగా కళ్లు తెరిచి చూశాడు కిషోర్. ఎదురుగా తల్లీ, తండ్రీ కనిపించారు. అతడి కళ్లు ఇంకా వెదుకుతున్నాయి. వరండాలో తనవే ఆత్రంగా చూసే అందరినీ దాటి స్తంభం చాటుగా నిలుచున్న తాతమీద దృష్టి నిలిపాడు. "తా. . . తా!" హీనస్వరంతో పిలిచినా తాతకు ఆ పిలుపు వినిపించింది. దగ్గరగా వచ్చాడు. "బాబూ!" వణికే కంఠంతో పలికాడు.

"తా. . .తా. . ." అంటూ నవ్వాడు. ఆ నవ్వులో అతడు నోటితో చెప్పలేని ఎన్నో మాటలు, వ్యక్తం చేయలేని ఎన్నో భావాలు ఉన్నాయి.

"తా. . .తా ... నువ్వు. . .చెప్పిన... నీ ... తు ... లు ... మా . . . రా . . . లి." అంతే. మళ్లీ కళ్లు మూసుకున్నాడు. ★